మాక్ డ్రిల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్‌పి కృష్ణకాంత్

ఈ ఏడాదైనా

పాఠ్య పుస్తకాలు అందేనా..?

- గత రెండేళ్లుగా ఇంటర్ పాఠ్యపుస్తకాల కొరత - ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు అగుచాట్లు
- జూన్ 1 నుండి ఇంటర్ కళాశాలలు ప్రారంభం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుంది. గత రెండు సంవత్సరాలుగా ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సరఫరా చేయడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు తీవ్ర అగుచాట్లు పడుతున్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 23 ప్రైవేటు జూనియర్ కళాశాలలు 75, ఎపి రెసిడెన్షియల్ కళాశాలలు ,2, ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలు8, బిసి వెల్ఫేర్ కళాశాలలు ఒకటి, మోడల్ స్కూల్స్ 16 ,కెజిబివిలు 26 ఉన్నాయి. వీటన్నిటిలో ప్రథమ సంవత్సరంలో 22వేల మంది ద్వితీయ సంవత్సరంలో 19 వేలమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. జూన్ 1 నుండి ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభం కారున్నాయి. ప్రతి ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా అందజేసేవారు. టిటిడి సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇంటర్ పాఠ్యపుస్తకాలను అందజేసేవారు. ఇప్పుడు గత రెండు సంవత్సరాలుగా ఇంటర్ పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అందడం లేదు. ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పుస్తకాల కోసం ప్రత్యేకంగా డబ్బులు వసూలు చేసి విద్యార్థులకు ఇస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాత్రం ఇవ్వడం లేదు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థుల శాతం కూడా తగ్గిపోయింది. అనేక కోర్సుల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారు. ప్రైవేటు కళాశాలలో విద్యార్థులు మాత్రం పుస్తకాలు ఉండడంతో ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి

- అబ్దుల్లా ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి

ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి. గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గిపోయింది. ఈ ఏడాది అయినా కళాశాలలో తెరిచేలోగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వాలి.

అవగాహన కోసం పోలీసుల మాక్ డ్రిల్

- కలెక్టర్ డాక్టర్ సృజన, ఎస్‌పి కృష్ణకాంత్ హాజరు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జూన్ 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎదుర్కోనే చర్యలపై అవగాహన కల్పించేందుకు కర్నూలు కౌంటింగ్ కేంద్రం రాయలసీమ యూనివర్సిటి దగ్గర రహదారి పై కర్నూలు పోలీసులు మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్‌ను కర్నూలు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన, కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణకాంత్ తిలకించారు. రాయలసీమ యూనివర్సిటీ వద్ద కౌంటింగ్ రోజున, కౌంటింగ్ ఫలితాల అనంతరం ఎవరైనా అల్లర్లు సృష్టించినా, హింసకు ప్రేరేపించినా చట్ట పరంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ఈ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించామని జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్‌పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఓట్ల లెక్కింపు అనంతరం ఏవైనా అవాంఛనీయ సంఘటనలు, హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నపుడు ఎటువంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దాని మీద కళ్ళకి కట్టినట్టు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. అల్లరి మూకలను ఏవిధంగా సంఘటనా స్థలం నుంచి తరిమికొట్టాలో, విధ్వంసానికి ప్రయత్నించే వారిని అణచివేసి, పరిస్థితులను ఏ విధంగా అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎలా నడుచుకోవాలో, గాయపడిన వారికి చికిత్స అందించడం, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడడం వంటి సన్నివేశాలు కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారన్నారు. ఎస్‌పి మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా ఎవరైనా అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలుగ జేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ధన, మాన, ప్రాణ నష్టం వాటిల్లకుండా చేపట్టే చర్యలను పోలీసులు మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.

ఈ మాక్ డ్రిల్ లో మొదటగా

పోలీసులు – అల్లరి మూకల మధ్య గొడవలు జరిగిన విషయంలో కల్పిత పాత్రలతో పోలీసులు ఆందోళన కారులుగా వేషం వేసి రాళ్లు విసిరినట్లు చేశారు. అనంతరం అల్లరి మూకల పై పోలీసులు టియర్ గ్యాస్, తుపాకులతో ఫైరింగ్, వజ్రవహనంతో ఫైరింగ్, లాఠీచార్జీ చేసి కర్నూలు పోలీసులు మాక్ డ్రిల్ చేపట్టారు. ఈ సంధర్భంలో ఇద్దరు అల్లరిమూకలు కిందపడి గాయపడినట్లు స్ట్రెక్చర్ పై అంబులెన్సులో పోలీసులు తీసుకెళ్ళినట్లు వంటి దృశ్యాలను ఆసక్తికరంగా ప్రదర్శించారు. అల్లరి మూకలు ఘర్షణలకు దిగితే పోలీసుల చర్యలు ఏ స్థాయిలో ఉంటాయో తెలిపేందుకే వాస్తవాన్ని తలపించే విధంగా పోలీసులతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు రోజు హింసాత్మక ఘటనలు జరగకుండా కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాట్లలో భాగంగా తీసుకునే చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు నాగరాజు, నాగబాబు, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్‌పి భావన, సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాసరెడ్డి, అబ్దుల్‌గౌస్, గౌతమి, శ్రీధర్, కిరణ్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్, ఆర్ఐ లు జావెద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- ఉత్తర అమెరికా తెలుగు సంఘం సౌజన్యంతో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యం, మందులు పంపిణీ
- సుశీల నేత్రాలయ, మైత్రి హాస్పిటల్ సహకారంతో నిర్వహణ
- సమాజ సేవలో నాట్స్ : అధ్యక్షులు బాపు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సమాజంలో సగటు మనిషికి వైద్యం ముఖ్యమైంది. అలాంటి వైద్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని 'భాషేరమ్యం–సేవే గమ్యం' నినాదంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) పని చేస్తుందని ఆ సంఘం అధ్యక్షుడు నూతి బాపయ్య చౌదరి(బాపు) అన్నారు. మంగళవారం కర్నూలు గడియారం ఆసుపత్రి సమీపంలోని సూర్జిత్ భవన్‌లో సుశీల నేత్రాలయ, మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని బాపు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాపు మాట్లాడుతూ నాట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, మహిళకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు, అమెరికాలో ఉండే ప్రవాస భారతీయులు సేవ కార్యక్రమాలు, గ్రామీణప్రాంతాల్లో రోడ్లు, తాగు నీటి సమస్యలు ఆర్‌డిటి వారి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు ఇలా ఎన్నో సమాజ సేవలు నాట్స్ చేస్తుందన్నారు. ముందు ముందు ప్రజలకు వైద్య, విద్య, మహిళల అభివద్ధి దిశగా నాట్స్ పని చేస్తుందన్నారు. ముఖ్యంగా కర్నూలు నగరంలో ఇంత పెద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు నాట్స్ తెలుపుతుందన్నారు. సుశీల నేత్రాలయా,మైత్రి హాస్పిటల్స్ ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో నిర్వహించాలని నాట్స్ సహకారం అందిస్తుందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎముకలు, గర్భిణులు, కళ్ళు, చిన్న పిల్లల సమస్యలు, జనరల్ మెడిసిన్ సమస్యలకు డాక్టర్లు వైద్యాన్ని అందించారు. మెడికల్ రెప్స్ యూనియన్ నాయకులు వెంకట్, ప్రసాద్ శర్మ , చంద్రశేఖర్, మైత్రి ఆసుపత్రి చీఫ్ ఫార్మసిస్ట్ రజియా, నాట్స్ అధ్యక్షుడు బాపు అందించారు. 1000 మంది దాకా ఈ శిబిరంలో పలు వైద్య సేవలను పొందారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, కన్వీనర్ జెఎన్. శేషయ్య, కార్యదర్శి గౌస్ దేశాయ్, కోశాధికారి కెవి నారాయణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి. నిర్మల, సుశీల నేత్రాలయ హాస్పిటల్ డాక్టర్ నేహా సుధాకర్, మైత్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వినోద్, డాక్టర్ శ్రీకర్, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాదియాలు, సుశీల నేత్రాలయా హాస్పిటల్, మైత్రి హాస్పిటల్ సిబ్బంది, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వాలంటీర్లు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వాలింటర్లు రాజశేఖర్, అబ్దుల్ దేశాయ్, విజయ్, ఖాజా పాషా, మహబూబ్ బాషా, ఎస్ఎండి.షరీఫ్, రషీదా, జయమ్మ, శిరీష పాల్గొన్నారు.

నాట్స్ అధ్యక్షులు బాపును సన్మానిస్తున్న స్ఫూర్తి కేంద్రం నిర్వాహకులు

వైద్య శిబిరానికి హాజరయిన ప్రజలు

కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు : జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కౌంటింగ్ ఏజెంట్ల నియామకం కోసం రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈనెల30 నాటికి ఫార్మ్-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల కౌంటింగ్, భద్రత అంశాలపై పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి,జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించిన పాణ్యం నియోజకవర్గ కౌంటింగ్ ఇంజనీరింగ్ బ్లాక్‌లోని మొదటి అంతస్తులో అసెంబ్లీ, పార్లమెంటు వేరువేరు గదులలో కౌంటింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. కౌంటింగ్ కోసం 14 టేబుల్స్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం 6 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 8 గంటలకు పార్లమెంట్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8.30 గంటలకు అసెంబ్లీ కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కొ కౌంటింగ్ టేబుల్ కోసం ఒక ఏజెంటును నియమించుకోవాలని వారు సదరు టేబుల్ నుంచి ఇంకొక టేబుల్‌కు వెళ్లకూడదని పాణ్యం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకం కోసం ఫారం-18ని ఈనెల30న సా.5.గంటలలోపు సమర్పించాలన్నారు. ఇవిఎంలో నమోదైన ఓట్లే ఫైనల్‌గా పరిగణిస్తామన్నారు. ప్రతి రౌండ్ కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఏజెంట్లతో షీట్‌లో సంతకం చేయించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం వచ్చే ఏజెంట్లు అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రం వైపు వెళ్లకుండా వారికి కేటాయించిన కేంద్రం వైపు వెళ్లేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఎలక్షన్ ఏజెంటును మార్చుకోవాలంటే ముందుగా ఇచ్చిన గుర్తింపు కార్డులను అందజేసి తిరిగి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్వీస్ ఓటర్ల ఓట్లను, పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఎన్నికల నియమ నిబంధనల మేరకు రాజకీయ పార్టీ ప్రతినిధులకు పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించారు. అదే రాయలసీమ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో కూడా మీడియా సెంటర్ ఏర్పాటు చేశామని, దాని ద్వారా అవసరమైన సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు అందజేస్తామన్నారు. టౌన్ డిఎస్‌పి విజయశేఖర్, కల్లూరు తహశీల్దార్ మునివేలు, పాణ్యం తహశీల్దార్ ఫణికుమార్, ఓర్వకల్లు తహశీల్దార్ నట్‌రాజ్, గడివేముల తహశీల్దార్ జమానుల్లఖాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

జిజిహెచ్‌లో ధర్మస్కోప్ మిషన్‌ను ప్రారంభిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టినరసమ్మ

జిజిహెచ్ లో వీడియో ధర్మస్కోప్ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల చర్మ వ్యాధి విభాగంలో వీడియో ధర్మస్కోప్ మిషన్‌ను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డితో కలిసి కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.వెంకటరంగా రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని చర్మ వ్యాధి విభాగంలో వీడియో ధర్మస్కోప్ మిషన్, అత్యాధునిక వైద్య పరికరాలు రోగులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. అవాన్చిత రోమాలు నల్ల మచ్చలు పులిపిర్లు తొలగించుట , జుట్టు తగ్గడం, చర్మం పునరుద్ధరించడం , పునర్జీవనం కొరకు లేజర్ మిషన్, బయాప్సీ లేకుండా చర్మ వ్యాధులను గుర్తించడానికి ఈ పరికరాలు చాలా ఉపయోగపడనున్నట్లు తెలిపారు. వీడియో డెర్మాస్కోప్ వైద్య పరికరాలను వైద్య విద్యార్థుల పరిశోధనకు ఉపయోగించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, చర్మ వ్యాధి విభాగపు హెచ్ఒడి డాక్టర్ పద్మజ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గౌతమి శ్రీ, డాక్టర్ రూపశ్రీ, డాక్టర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి నేడు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీకి బుధవారం కౌన్సిలింగ్ దిన్నదేవరపాడులోని గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ శ్రీదేవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత వెయిటింగ్ లిస్టులో ఉన్నటువంటి విద్యార్థులకు అవకాశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి. ఉదయం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా10139మంది విద్యార్థులుకు గాను 9749 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అయ్యారని ఆర్ఐఒ గురువయ్య శెట్టి వెల్లడించారు. 379 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం 2093 విద్యార్థులకు గాను 1985 మంది విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. 108 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరయ్యారన్నారు.

ఎన్‌టిఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

ఎన్‌టిఆర్ జయంతి వేడుకలో తిక్కారెడ్డి డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రేసేతర తొలి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను టిడిపి జిల్లా కార్యాలయంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఆకెపోగు ప్రబాకర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, బిటి.నాయుడు, టిజి. భరత్, బస్తీపాడు నాగరాజు, డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, వై నాగేశ్వరరావుయాదవ్ కె.నాగేంద్ర, మహిళ అధ్యక్షురాలు ఎస్. ముంతాజ్ పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులతో కలిసి గణంగా నిర్వహించారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాలులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. తిక్కారెడ్డి, నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినది మొదలుకొని 1982 వరకు ఉమ్మడి ఆంధ్రరాష్ట్రాన్ని నిరాటంకంగా పాలించిన కాంగ్రేస్ పాలనలో అప్పటి కాంగ్రెస్ పెద్దలు దోచేసి డిల్లీ కాంగ్రెస్ పెద్దలకు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టారని ఆరోపించారు. అలాంటి సందర్భంలో రాష్ట్రాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో ఎన్‌టిఆర్ 1982 మార్చి 29న టిడిపిని స్థాపించి, 9 మాసాల పాటు రాష్ట్రం మొత్తం కలియతిరిగి అధికారాన్ని చేపట్టి 1983 జనవరి 9న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టి గిన్నీస్ పుస్తకములో చోటుసంపాదించారన్నారు. యావత్ తెలుగువారి ఖ్యాతిని దశదిశాలా వ్యాపింపజేసిన తెలుగువారి గుండెచప్పుడు ఎన్‌టిఆర్ అన్నారు. తర్వాత జాతీయ స్థాయిలో నేషనల్ ఫ్రంటు ఏర్పాటు చేసి చైర్మన్ హోదాలో కేంద్రంలో 1999లో కాంగ్రేసేతర ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. పార్టీ నాయకులు కార్పోరేటర్ కె.పరమేష్, పద్మాలతా రెడ్డి, ఎస్.అబ్బాస్, రామాంజనేయులు, నాగరాజు యాదవ్, సోమిశెట్టి నవీన్, జి.తిరుపాల్, నందిమధు, అర్యశంకర్, నాగరాజు, లింగన్న, పెరపోగు రాజు, బాలవెంకటేశ్వరరెడ్డి, బాబ్జ్, చంద్రకాంత్, డి జేమ్స్, యస్. షేక్షావలి, పి.రవికుమార్, సంజీవలక్ష్మి, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మీ గున్నా మార్క్, పి.హనుమంతరావు చౌదరి, మల్లెల పుల్లారెడ్డి, శ్రీనివాసులు, రవిచంద్రశర్మ, ఉమర్ బాష, కుంపటి క్రిష్ణ, బెతంక్రిష్ణ, కాకరవాడ చిన్న వెంకటస్వామి, నర్సింహులు, రామకృష్ణ, జూటూరిరవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంజీవ్‌కుమార్

కర్నూలు కార్పొరేషన్ : మహిళల అభ్యున్నతికి ఆస్తిలో వాటా కల్పించి సమాజంలో స్త్రీకి సమున్నత గౌరవం కల్పించిన మహోన్నత నాయకుడు సామాజిక సంస్కర్త, నవయుగ వైతాళికుడు నందమూరి తారక రామారావు అని మీసాల సుమలత తెలిపారు. మంగళవారం కర్నూలు నగరంలోని 48 వ వార్డు నేతాజీ సర్కిల్ లో మాజీ సీఎం ఎన్టీఆర్ 101జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. మీసాల సుమలత మాట్లాడుతూ ఆడపడుచులకు ఆస్తి హక్కు కల్పించడంతోపాటు వారి విద్యాభివృద్ధికి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారన్నారు.

సి బెళగల్ : మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ అనతికాలంలో సేవలు ఘనమైనవని మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. మంగళవారం 101 జయంతి సందర్భంగా ఎన్‌టిఆర్ పార్కులో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి స్వీట్ పంచుకున్నారు. తెలుగు దేశం పార్టీని స్థాపించి సామాన్యులకు రాజకీయ పరిజ్ఞానం అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు.

మద్దికేర : మద్దికేర మండలం ఎడవల్లి గ్రామపంచాయతి టిడిపి ఆధ్వర్యంలో, ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారులో పడకేసిన పారిశుధ్యం

రైతు బజారు సమస్యలపై ఆరాతీస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు పుల్లారెడ్డి , తదితరులు

-దుర్వాసనతో ముక్కు మూసుకుని కూరగాయలు, పళ్లు కొంటున్న ప్రజలు
-నిర్వహణ గాలికి వదిలేసిన అధికారులు-పరిష్కరిస్తామంటూ ఫోన్ ద్వారా ఇఒ హామీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు వెంకటరమణ కాలనీ సమీపంలో అమీన్ అబ్బాస్ నగర్ రైతు బజారులో మురుగు కాలువ శుభ్రం చేయక , చెత్త పేరుకొని పోయి భరించలేని దుర్వాసనవస్తుంది. రైతు బజారుకు చెందిన భవనంలో అడుగుదీసి అడుగుపెట్టే పరిస్థితి లేదు. నిత్యవసర సరుకులు, కూరగాయలు, ఆకుకూరలు పండ్లు కొనేందుకు వచ్చిన వందలాదిమంది దుర్వాసనతో ముక్కు మూసుకొని తిరగాల్సిన పరిస్థితి దాపరించిందని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు వి .విజయ్, ఎ. వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు పిపిఎస్ఎస్ ప్రతినిధి బృందం మంగళవారం అమీన్ అబ్బాస్‌నగర్‌లో ఉండే రైతు బజారులో పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థ కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు రైతు బజార్ కోసం కేటాయించిందన్నారు. రైతు బజార్ నిర్వహణను సంబంధిత అధికారులు గాలికి వదిలేసారని విమర్శించారు. నిత్యవసర సరుకులు, ఆకుకూరలు కూరగాయలు పండ్లు పూలు అమ్ముకునే వారి దగ్గర క్రమం తప్పకుండా బాడుగలు వసూలు చేసుకుంటూ కనీసం పారుశుధ్యాన్ని మెరుగుపరచాలని స్పృహ కూడా లేదన్నారు. వెంటనే పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తామని సెలవులో ఉన్న ఇఒ జయమ్మ ఫోన్ ద్వారా హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పాల్గొన్న ప్రతినిధి బృందంలో పిపిఎస్ ఎస్ నగర నాయకులు కె. శ్రీనివాసులు, సివి.వర్మ, ఎస్.జాకీర్, కె.వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల జాబితా విడుదల

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని మున్సిపాలిటీ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయులకు లాంగ్వేజ్ పండిట్లకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు సంబంధించిన మెరిట్ జాబితా విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. శామ్యూల్ మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 31న తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

టెన్త్ పరీక్షలకు 2863 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న టెన్త్ సప్లమెంటరీ పరీక్షకు 2863 మంది గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె. శామ్యూల్ వెల్లడించారు. జిల్లాలో11765 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కేవలం 8902 మంది విద్యార్థులు హాజరు పరీక్షకు హాజరయ్యారన్నారు. జిల్లాలో ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగలేదని వెల్లడించారు.

మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉమామహేశ్వరరావు

సివిల్ సప్లయ్ హమాలీలకు పని భద్రత కల్పించాలి

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

సివిల్ సప్లయ్ హమాలీలకు పని భద్రత కల్పించాలని ఎపి సివిల్ సప్లయ్‌హమాలి యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కె ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు కార్మిక కర్షక భవన్లో ఎపి సివిల్ సప్లయ్ హమాలి యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణ మాట్లాడారు సివిల్ సప్లయ్ హమాలీలకు పని భద్రతకు భంగం కలిగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని, కేంద్ర సిఫార్సుల పేరుతో ఎంఎల్ఎస్ పాయింట్ రేషన్ షాపుల మార్పులు చేర్పులతో హమాలీ కార్మికుల్లో పని భద్రత అదాయాలు పడి పోయి అసంతృప్తికి దారి తీస్తుందని అన్నారు. స్టేజ్ 2 విధానం ఆదాయం పేరుతో చేస్తున్న మార్పులను మన పక్క రాష్ట్రం అమలు చేయడం లేదన్నారు. మన రాష్ట్రం లో సంబంధించి స్టేజ్ 2 చెల్లింపులు వెయిట్ ఆధారంగా చెల్లిస్తుందని దూర భారాల రూపంలో కాదు కనుక స్టేజ్ 2లో పాత విధానాన్ని కొనసాగించడం వల్ల హమాలీలకు పని భద్రత,ఆదాయం నష్ట పోకుండా ఉంటాయన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్,.జాయింట్ కలెక్టర్ కలుగచేసుకొని రేషన్ షాపుల మార్పులను లేకుండా పాత పద్ధతిని కొనసాగించాలని కోరారు. నంద్యాల జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నాగరాజు , కర్నూలు సివిల్ సప్లయ్ హమాలి జిల్లా కార్యదర్శి బజారన్న , ఆయా డివిజన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడంగల్ ఇప్పించండి : బాధిత రైతులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని కులుమాల గ్రామానికి చెందిన చిన్న రంగన్నకు గ్రామంలో రెండెకరాల పొలం ఉంది. ఆయన గోనెగండ్లలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో రూ.90 వేల రుణం తీసుకున్నారు. అలాగే కోడుమూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన అల్లి సాహెబ్ భార్య మహబూబ్‌బీకి మండలంలోని కున్నూరు గ్రామ సర్వే నెంబర్ 249-1ఎలో రెండెకరాల పొలం ఉంది. ఆమె కోడుమూరు రాయలసీమ గ్రామీణ బ్యాంకులో రూ.50 వేల రుణం తీసుకున్నారు. తాము పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలంటే బ్యాంకు సిబ్బంది అడంగల్, 1బి అడుగుతున్నారని, అవి తీసుకుందామని గ్రామ సచివాలయాల దగ్గరికి వెళితే వాటిని లాక్ చేశారని సంబంధిత సిబ్బంది సమాధానం ఇవ్వడంతో అడంగల్ కోసం తహశీల్దార్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నామని మంగళవారం వాపోయారు. అడంగల్ పత్రాలు లేకపోతే తాము సకాలంలో పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేమని, తమకు అడంగల్, 1బి ఇప్పించాలని కోరారు.

రైతులకు సరిపడ విత్తనాలు అందించాలి

- ఎపి రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - కోసిగి

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలో వేరుశనగ రైతులకు సరిపడ విత్తనాలు సకాలంలో సరఫరా చేయాలని ఎపి రైతుసంఘం నాయకులు కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ కార్యాలయంలో ఎంపిఇఒ పవిత్రకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ప్రభుత్వం వేరుశనగ రైతులకు సరిపడ విత్తనాలు ఇంతవరకు సరఫరా చేయలేదని తెలిపారు. రైతులు విత్తనాలు అధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు బ్యాంకు రుణాలు కూడా సకాలంలో అందడం లేదని తెలిపారు. రైతులు పెట్టుబడి కోసం ప్రయివేట్ వ్యక్తులను ఆశ్రయిస్తూ నష్టపోతున్నారని చెప్పారు. కల్తీ విత్తనాలు, కల్తీ పురుగు మందుల బెడద రైతులను వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపరిహారం జాబితాలో రైతుల పేర్లు ఉన్నా చాలా మంది రైతులకు పరిహారం జమ కాలేదన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి మండలంలో రైతులకు సరిపడ వేరుశనగ విత్తనాలు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతు సంఘం నాయకులు హనుమంతు, రామకృష్ణ, శ్రీనివాసులు, ఆంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

'లూజు పెట్రోల్ అమ్మకాలపై నిషేధం'

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పట్టణంలో, గ్రామాల్లో ఈనెల 6 వరకు లూజు పెట్రోల్, డీజిల్, బాణసంచా అమ్మకాలపై నిషేధం విధించినట్లు మున్సిపల్ కమిషనర్ రామచంద్రా రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. పెట్రోల్, డీజిల్, కిరోసిన్‌ను కవర్లు, బాటిళ్లు, డబ్బాల్లో అమ్మి నిబంధనలు ఉల్లంఘించిన యజమానులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని, లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

గొడవలకు దిగితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజలకు సూచనలు ఇస్తున్న పోలీసు సిబ్బంది

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత గ్రామాల్లో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహ్మద్ రిజ్వాన్ ప్రజలకు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఏరూరు గ్రామంలో ఎస్పీ ఆదేశాల మేరకు మహ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో హాలహర్వి ఎస్ఐ నరేంద్ర, ఆలూరు ఎస్ఐ ఓబులేసు, హోళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడుతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామాల్లో అసాంఘిక సంఘటనలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్తవారు, అనుమానితులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. గతంలో కేసులున్న వారి ఇళ్లలో కూడా తనిఖీ చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. ఫలితాలు వచ్చిన రెండు రోజుల వరకు గ్రామాల్లో ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని కోరారు. ఎఎస్ఐ నజీర్ అహ్మద్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వృథా.. సమస్య తీరేదెలా..?

ప్రజాశక్తి-గోనెగండ్ల

వేసవిలో గుక్కెడు తాగునీటి కోసం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. మండలంలోని కులుమాల గ్రామంలో ఖాళీ బిందెలతో ఎంపిడిఒ కార్యాలయం దగ్గర నిరసన కూడా చేపట్టారు. మండలంలో తొలకరి పలకరించి ఒకటి, రెండు వానలు కురిసి వాతావరణం చల్లబడినప్పటికీ గ్రామాల్లో తాగునీటి సమస్య మాత్రం తగ్గలేదు. కులుమాల గ్రామంలో బోరు నుంచి ప్రజలు పట్టుకున్న తర్వాత నీరు వృథాగా పోతుండడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో జల జీవన్ మిషన్ కింద పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రరూపం దాల్చడంతో అధికారులు ఊరి చివర బోరు వద్దే నీరు పట్టుకునే ఏర్పాటు చేశారు. గ్రామస్తులు నీటిని పట్టుకున్న తర్వాత బోరు నుంచి నిరంతరం నీరు వృథాగా పారుతుంది. నీటి వృథా ఇలా ఉంటే సమస్య తీరేదెలా అని పంచాయతీ అధికారులు, నాయకులపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బోరుకు అత్యంత సమీపంలోనే ఓవర్ హెడ్ ట్యాంకు ఉందని, బోరు నుంచి పైపు లైన్ ద్వారా నీటిని ట్యాంకులోకి వదిలి, ట్యాంకు దగ్గరే నీటిని పట్టుకునే ఏర్పాటు చేస్తే నీటి వృథాను అరికట్టి, గ్రామంలో నీటి సమస్య కూడా తగ్గే అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు.

నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

30న అన్నదానం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలో వెలిసిన శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ 92వ వెండి రథోత్సవం సందర్భంగా పట్టణంలో సంతపేటలో, పాత పోస్టాఫీస్‌కు వెళ్లే దారిలో మహర్షి పాఠశాల ప్రాంగణంలో అవ్వ భక్తులందరికీ ప్రసాద వితరణ ఉంటుందని అల్యూరు మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అన్న ప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు. తన శిష్యులు, తన మిత్రులందరితో కూడా కలిసి చేస్తున్న ఈ కార్యక్రమానికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సేవ చేయాలనుకునే వారు ఉదయం 10 గంటలకు పాఠశాల దగ్గరికి రావాలని కోరారు. ఇతర వివరాలకు 7989346355 సంప్రదించాలని తెలిపారు.

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు

మాట్లాడుతున్న శివరామప్రసాద్

ప్రజాశక్తి - నందవరం

విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేందుకు, వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల్లో వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయాధికారి వై.శివరామప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. నందవరం గ్రంథాలయంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు గ్రంథాలయాలు వేదికలుగా మారాయని తెలిపారు. వైజ్ఞానిక, సాంస్కృతిక, సృజనాత్మకత, కళా రంగాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆంగ్ల భాషలో సంభాషణ, చిత్రలేఖనం, రంగులు వేయడం, కాగితంతో కళారూపాలు, చెస్ ఆడుతున్నారని తెలిపారు. సంగీతం, నృత్యం, బొమ్మల తయారీ, నటనలో శిక్షణ ఉంటుందన్నారు. క్యారమ్స్, చెస్ ఆటలు ఆడిస్తున్నామన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు.

కౌతాళం : వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో ఆటల పోటీలు నిర్వహించారు. మంగళవారం గ్రంథాలయ అధికారిని మధు లీల ఆధ్వర్యంలో విద్యార్థులకు మ్యాజిక్ చైర్, ఆటల పోటీలు నిర్వహించారు. మరి కొంతమంది విద్యార్థులకు పుస్తక పఠనం చేపట్టి విద్య పట్ల, ఆటల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించారు. ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ అధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

ఆదర్శనీయులు ఎన్‌టిఆర్

- టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

- ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి ఆదోని

కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు జీవితం ఆదర్శనీయమని టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆదోని టిడిపి మీనాక్షి నాయుడు, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ పార్థసారథి, టిడిపి జిల్లా నాయకులు భూపాల్ చౌదరిలు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో ఎన్‌టిఆర్ టిడిపిని స్థాపించారని తెలిపారు. ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన పింఛను పథకం నేడు లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందని కొనియాడారు. అలాగే ఆదోనిలోని టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె ఆది కృష్ణమ్మ కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ... రాజకీయాలతోపాటు సినీరంగంలో ప్రపంచ వ్యాప్తంగా కీర్తిప్రతిష్టలు తెచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. గుడిసె శ్రీరాములు, రామకృష్ణ ఉన్నారు. **మంత్రాలయం**లోని మాధవరం గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాధవరం మాజీ సర్పంచి ఎస్.రఘునాథ్ రెడ్డి, టిడిపి యువనాయకులు ఎన్.రాకేష్ రెడ్డి, ఎన్.రాజా రెడ్డి, అశోక్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య, చావిడి వెంకటేష్, వరదరాజులు, వట్టెప్ప గారి నరసింహ, ఏబు, శివ, నాగరాజు, మేకల నరసింహులు, కల్లుదేవకుంట భీమయ్య, రాగన్న, పవన్ కుమార్, బి.రాజు, దేవేందర్, గోపాల్, మాధవరం విజయ్, చిలకలడోణ హనుమంతు, చెట్నిహళ్లి, మేకల మల్లేష్, నాగేష్, మాధవరం భీమా రెడ్డి, కౌలుట్లయ్య, బంద్రాల నరసింహులు, జాలవాడి విజయ్ కుమార్, కోసిగి హుస్సేని, తలారి హనుమంతు, యాగంటి ఈరన్న, పోలి శివ, మజ్జిగ నాగేంద్ర, డీలర్ శ్రీనివాసులు, రామయ్య, బాలరాజు, దబ్బల రోగప్ప, కురువ రామలింగప్ప, సౌలహళ్లి శివరాముడు, కేశవ నాయక్, గంగ నాయక్, జనసేన నాయకులు ఏసోబు, టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామకృష్ణ, ఐటిడిపి సభ్యులు లింగప్ప, చిదానంద పాల్గొన్నారు. **కౌతాళం**లో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు సురేష్ నాయుడు, రామకృష్ణారెడ్డి, చెన్న బసప్ప, అడివప్ప గౌడ్, వెంకటపతిరాజు, టిప్పు సుల్తాన్ మాట్లాడారు. టిడిపి యువ నాయకులు రామకృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు సతీష్ నాయుడు, చిన్న, స్టోర్ సిద్ధప్ప, రామలింగన్న, కురువ వీరేష్, కర్రీ బసప్ప గౌడ్, హుస్సేన్ బాష, హాజీ, మారెప్ప, చంద్రన్న, రమేష్ గౌడ్, మూకన్న, రామన్ గౌడ్, గుండప్ప, లక్కే గోవిందు, ఈరన్న, తిక్కయ్య, మౌలా, కురుగోడు, రహిమాన్, నరసప్ప, అయ్యప్ప, యువ నాయకులు పాల్గొన్నారు. **దేవనకొండ**లోని టిడిపి కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, రామారావు నాయుడు, మల్లయ్య, మాలిక్ బాష, చిన్నయ్య శెట్టి, టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు రంగన్న, రాజా సాబ్, మల్లికార్జున గౌడ్, రాజశేఖర్ గౌడ్, రాజగోపాల్ గౌడ్ పాల్గొన్నారు. **హాలహర్వి** బస్టాండ్ ఆవరణలో ఉన్న టిడిపి జెండా దగ్గర టిడిపి మండల కన్వీనర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, శ్రీగాది లింగేశ్వర స్వామి, శ్రీటోపీ మారెమ్మవ్వ, బసరకోడులో మారెమ్మవ్వ ఊరి దేవరకు వెళ్లి దర్శించుకున్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి పాల్ రెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి హరి రెడ్డి, టిడిపి నాయకులు, సర్పంచి మల్లికార్జున, శ్రీధర్, బండారు మారుతి, కృష్ణమ నాయుడు పాల్గొన్నారు. **నందవరం**లోని టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, తాలూకా క్లస్టర్ ఇన్‌ఛార్జి మాధవ్ రావు దేశాయ్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్ పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లోని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. రమాకాంతరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, బొగ్గుల తిక్కన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జునలు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు మీ సేవ ఆంజనేయులు, రాజ్ కుమార్, నరసన్న, సుధాకర్, వీరేష్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, హనుమంతు, యంకన్న, గోనుమాను నరసన్న, పెద్దయ్య, రంగన్న, రాముడు, వెంకటరెడ్డి, సత్యన్న గౌడ్, రాజు, ముక్కన్న, యంకన్న, కంబగిరి, తాయన్న, నర్సిరెడ్డి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసుకొని ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించారు. పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు కొండయ్య చౌదరి, కలీముల్లా, రామదాస్ గౌడ్, దయాసాగర్, రంగస్వామి గౌడ్, తురేగల్ నజీర్ అహ్మద్, వాల్మీకి శంకరయ్య పాల్గొన్నారు.

సలీం కుటుంబానికి బీవీ పరామర్శ

పట్టణంలోని 11వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త గోల్డ్ స్మిత్ సలీం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకొని 11వ వార్డులో గల సలీం స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి హామీ ఇచ్చారు.

ఆదోనిలో నివాళులర్పిస్తున్న మీనాక్షి నాయుడు, డాక్టర్ పార్థసారథి

ఆదోనిలో నివాళులర్పిస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

ఎమ్మిగనూరులో నివాళులర్పిస్తున్న బీవీ

దేవనకొండలో

కౌతాళంలో నివాళులర్పిస్తున్న నాయకులు

నందవరంలో కేక్ కట్ చేస్తున్న మాధవరావు దేశాయ్

హాలహర్విలో వీరభద్ర గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంత్రాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - కౌతాళం

గుండెపోటుతో టిడిపి నాయకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రౌడూరు గ్రామానికి చెందిన మంగలి బుడదొడ్డి తిరుపతిలో ఉన్న అల్లుడు, కూతురిని, కుమారులను పలకరించడానికి వెళ్లారు. మంగళవారం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు, భార్య ఉన్నారు. బుడదొడ్డి మృతి టిడిపికి తీరని లోటని టిడిపి మండల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి

ప్రజాశక్తి- దేవనకొండ

హోంగార్డు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం దేవనకొండలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు... స్థానిక పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీనివాసులు (40) సోమవారం రాత్రి విధులు నిర్వహించి మంగళవారం తెల్లవారుజామున పోలీసు డ్రెస్‌లోనే గుండెపోటుకు గురై నిద్రలో మృతి చెందారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సూగూరు గ్రామానికి చెందిన చాకలి పరశప్ప కుమారుడు చాకలి రాజశేఖర్ (21) మంగళవారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. గ్రామంలో తన ఇంటి వద్ద ఎద్దుల కోసం రేకులతో షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఆ షెడ్ కు విద్యుత్ కనెక్షన్‌ను ఇచ్చిన నేపథ్యంలో వేసుకున్న ఫ్యాన్ ద్వారా షెడ్‌లో ఉన్న ఇనుప రాడ్‌కు విద్యుత్ సరఫరా అయింది. గమనించని రాజశేఖర్ దాన్ని తాకడంతో విద్యుదాఘాతా నికి గురయినట్లు బంధువులు తెలిపారు. రాజశేఖర్ కర్నూలులో స్టార్ టుడే వార్తాపత్రికకు స్టాఫర్ పనిచేస్తున్నట్లు సమాచారం.

30న శ్రీమహాయోగి లక్ష్మమ్మ రథోత్సవం

- 92వ వెండి రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలో మహాయోగి లక్ష్మమ్మవ్వ రథోత్సవం గురువారం (30) సాయంత్రం 3 గంటలకు జరగనుంది. గురువారం తెల్లవారు జాము నుంచి అవ్వ దర్శనం కోసం భక్తులు తరలిరానున్నారు. అంతకుముందు అవ్వ మూల బృందావనికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మహారథోత్సవం సందర్భంగా పట్టణంలో అవ్వ ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

లక్ష్మమ్మవ్వ చరిత్ర...

మహాయోగి లక్ష్మమ్మవ్వ ఆలూరు మండలం మూసనపల్లి గ్రామానికి చెందిన దళిత దంపతుల మంగమ్మ, బండిప్పల రెండో కుమార్తె. ఈమెకు కర్ణాటకలోని ఇమ్రాపురం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం చేశారు. లక్ష్మమ్మవ్వ సాధారణ మహిళగా జీవనం సాగించలేక పోయారు. సమసమాజం స్థాపనతో పాటు ప్రేమ, దయ, దాన, ధర్మం, ఆధ్యాత్మికతను పాదుగొలిపేందుకు ఆమె నడుం బిగించారు. తను ఆశించిన సమాజం ఆవిష్కరణ కోసం ఊరూరా తిరిగారు. ఎంతోమందిలో మార్పు తెస్తూ ఆదోనికి చేరుకున్నారు. తాను సంకల్పించిన సమాజం ఆవిష్కారానికి బీజం పడిందని తెలుసుకొని పరబ్రహ్మంలో లీనమయ్యారు. శ్రీలక్ష్మమ్మవ్వ జీవ సమాధి రోజునే ఆలయ నిర్మాణం ప్రారంభించారు. ముందుగా సమాధిని నిర్మించారు. అనంతరం పూర్తిస్థాయిలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. వెండి రథం, అవ్వ సమాధి కోసం వెండి కవచం, అంతఃపురం, ఉత్సవ మూర్తికి వెండి రూపాల్లో భక్తులు సమర్పించిన కానుకలను వినియోగించారు.

శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ చరిత్ర : బజారులో చెత్త తొట్టి పక్కన కూర్చొనే వారు. రోజులు గడుస్తున్నా అవ్వ తనలో తాను మాట్లాడడం, నవ్వడం, పాటలు పాడడం చేసేవారు. అందరూ ఆమెకు తిక్క అని తిక్క లక్ష్మమ్మ అని పిలిచేవారు. తొట్టి పక్కన కూర్చొవడంతో 'తొట్టి లక్ష్మమ్మ' అని పిలిచేవారు. అవ్వ భక్తులు రాయచోటి రామయ్య, చాకలి పాపన్న, లక్ష్మయ్య శెట్టిలు అవ్వను జాగ్రత్తగా చూసుకునేవారు. రామయ్య అవ్వ బాధ్యతలు చూసుకొనేవారు. అవ్వ వైశాఖ బహుళ సప్తమి మే 16న ఉదయం సమాధిలోకి ప్రవేశించారు. అవ్వ ఎప్పుడూ కూర్చొనే స్థలంలో సమాధి కోసం రామయ్య సహకరించారు. అప్పటి నుంచి ప్రతేడాది వైశాఖ బహుళ సప్తమి నాడు లక్ష్మమ్మవ్వ జాతర నిర్వహిస్తారు. ఇప్పటి రాచోటి రామయ్య వంశస్తులు ఆలయ ధర్మకర్తలుగా వ్యవహరిస్తూ అన్ని కార్యక్రమాలు చూసుకుంటున్నారు. శుక్రవారం, అవ్వ జాతర వంటి ప్రత్యేక రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భక్తులు సమాధిని సందర్శిస్తారు. దర్శనం ఆలస్యమవుతోంది. దీనికి పరిష్కారంగా రాచోటి రామయ్య మరో మార్గాన్ని నిర్మించారు. ఒకటి ప్రవేశానికి, మరొకటి నిష్క్రమించడానికి. దర్శనం సులభతరమైంది.

లక్ష్మమ్మ బావి : 1950వ దశకం చివరిలో పట్టణంలో తీవ్ర కరువు, నీటి కొరత ఏర్పడింది. రాచోటి సుబ్బయ్య సూచనల మేరకు బావి తవ్వారు. అవ్వ దేవాలయం వెనుక బావి ఉంది. బావిలో నీరు నిండుగా ఉంది. పట్టణ ప్రజలకు సేవ చేసేందుకు ఈ నీటిని పంపింగ్ చేశారు.

వెండి రథం : 1932లో సమాధికి రాకముందే అవ్వను మొదటిసారిగా రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. రాచోటి వీరన్న రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. పూర్వం అవ్వ జాతర సమయంలో బండ్ల పండగకు చెక్క రథాన్ని ఉపయోగించేవారు. 1996లో వెండి రథం పనులు ప్రారంభించారు. రథం వెండి కవచం కోసం 390 కిలోల వెండిని ఉపయోగించారు. మే 18, 1998 నుంచి రజత రథోత్సవం ప్రారంభమైంది. లక్ష్మమ్మవ్వ ఉత్సవ మూర్తిని ప్రతేడాది వార్షిక జాతర సందర్భంగా వెండి రథంపై ఆదోని ప్రధాన వీధుల చుట్టూ తీసుకెళ్తారు.

గ్రానైట్ ఆర్చి : శ్రీమహాయోగి లక్ష్మమ్మవ్వ ద్వంద్వ ఆర్చి వేతో కూడిన గ్రానైట్ రాక్ వెల్‌కమ్ ఆలూరు రోడ్డు, బైపాస్ రోడ్డు జంక్షన్ పాయింట్ వద్ద ఏర్పాటు చేశారు. మార్చి 18, 2011న ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య భూమి పూజ చేశారు. ఈ ఆర్చి కాంక్రీట్ పునాదిని కలిగి ఉంది. నాలుగు 30 ఏకశిలా గ్రానైట్ దిమ్మెలు స్తంభాలు, కిరణాలుగా చెక్కబడ్డాయి. మొత్తం నిర్మాణ పనుల్లో 400 టన్నుల గ్రానైట్‌ను ఉపయోగించారు. వంద మంది అత్యంత నైపుణ్యం కలిగిన శిల్పులు, హస్తకళాకారులతో కూడిన కార్యదళం నిమగ్నమై ఉంది. ఈ భారీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. ఈ తోరణం జూన్ 8, 2017న భక్తులకు అంకితం చేశారు.

అవ్వ బ్యాంకు : రాచోటి రామయ్య 1984లో శ్రీమహాయోగి లక్ష్మమ్మ కోఆపరేటివ్ బ్యాంకు పేరుతో బ్యాంకింగ్ సేవలను ప్రారంభించారు. బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ పట్టణంలోని ఇతర బ్యాంకుల్లో నెంబర్ వన్‌గా నిలిచింది. బ్యాంకు మంచి లాభాలు పొంది సొంత భవనాన్ని పొందగలిగింది. నవంబర్ 30, 2009న మార్కెట్ యార్డులో మరో శాఖను కూడా ప్రారంభించారు.

ఆధ్యాత్మిక కేంద్రం

భగవాన్ శ్రీమహాయోగి లక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఒక ఛారిటబుల్ ట్రస్ట్ ప్రజల వృత్తి, విద్యా, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక కేంద్రం ఫిబ్రవరి 4, 2004న ప్రారంభించారు. రాచోటి రామయ్య, శ్రీచంద్రశేఖరానందగిరి స్వామి (శ్రీవాసవీ పీఠాధిపతి), మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య సమక్షంలో ప్రారంభించారు. ఉచిత సంస్కృత కోచింగ్, ఉచిత డ్యాన్స్, మ్యూజిక్ కోచింగ్, ఉచిత యోగా బోధన, నేర్చుకున్న పండితుల ప్రసంగాలు రోజూ జరుగుతాయి. ఛారిటబుల్ ట్రస్ట్ కింద నడుస్తున్న ఇతర సేవలు ఇక్కడ ఉన్నాయి.

ప్రభుత్వ కళాశాల

జూన్ 11, 1989లో శ్రీమహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మిగనూరులో స్థాపించారు. ఇది ఆదోని నుంచి 28 కిలోమీటర్ల 10.7 ఎకరాల విలువైన భూమిని రాచోటి రామయ్య (దేవాలయ ట్రస్టు వారసత్వ ఛైర్మన్) కళాశాల కోసం విరాళంగా ఇచ్చారు. ఇది ఎమ్మిగనూరులో స్థాపించిన మొదటి డిగ్రీ కళాశాల. అవ్వ పట్ల అపారమైన ప్రేమ, విశ్వాసంతో భక్తులు ప్రజలకు అందించడానికి అనేక సేవలను ప్రారంభించారు. అవ్వ పేరుతో అనేక సేవా సంస్థలు ప్రారంభించారు.

గురుకుల, నవోదయలో నారాయణ ప్రైమ్ ప్రభంజనం

ప్రజాశక్తి - ఆస్పరి

గురుకుల, నవోదయ పోటీ పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ ప్రైమ్ స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకమే తమ పాఠశాల పునాది అని తెలిపారు. ఈ ఎడాది నవోదయలో జి.చరిత 96, కావ్య 84, విష్ణు 82వ ర్యాంకులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారని చెప్పారు. గురుకులలో కావ్య 75, విష్ణు 180, సాయి కీర్తన 226, హర్షవర్ధన్ రెడ్డి 247, విష్ణు ప్రియ 380, గౌతమి వర్ధన 457, శేషాద్రి నాయుడు 699, శ్రీనిధి 738, ఇందు 700, అక్షర 895, మనస్విని 964వ ర్యాంకులు సాధించారని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఎల్ఇడి ప్రొజెక్టర్ విద్య బోధన చేస్తామన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే కంప్యూటర్ విద్య అందిస్తామని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామన్నారు. గురుకుల, నవోదయ, మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు.

తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య

తల్లిదండ్రులు లేని విద్యార్థులకు తమ పాఠశాలలో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. ఒక ఇంట్లో ముగ్గురు విద్యార్థులు చేరితే ఒక విద్యార్థికి ఉచితంగా విద్య అందిస్తామన్నారు.

మెనూ కచ్చితంగా పాటించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మెనూపై అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ శ్రీనివాసులు

మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనల మేరకు మెనూను పాటించి తీరాలని ఎంఇఒ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నాయని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం చేసేందుకు అసౌకర్యాలు ఉంటే ఇప్పుడే తమ దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. ప్రభుత్వం నిర్ధారించిన మెనూ ప్రకారం ఏ వారానికి ఆ వారం కచ్చితంగా విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు, సిఆర్‌పిలు హుస్సేనప్ప, మల్లికార్జున, బీచుపల్లి పాల్గొన్నారు.

రుచికరమైన భోజనమందించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - నందవరం

విద్యార్థులకు మంచి రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఎంఇఒ సుదర్శన్ రెడ్డి తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని అందించే వంట ఏజెన్సీ సభ్యులకు నందవరం ఎంఇఒ కార్యాలయంలో (ఎంఆర్‌సి) ఎంఇఒ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గతంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కొన్ని నూతన మార్పులతో, కొత్త మెనూ తయారు చేసిందని తెలిపారు. దాని ప్రకారమే విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. సిఆర్‌పి ఉరుకుందు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, డిటిపి శైలజ పాల్గొన్నారు.

విబిఎస్ విద్యార్థులకు ప్రేమ విందు

ప్రజాశక్తి - కౌతాళం

భోజనం వడ్డిస్తున్న నాయకులు

కౌతాళంలో పాస్టర్ జి.నందకుమార్, పాస్టర్ సతీష్ ఆధ్వర్యంలో వేసవి కాలపు ఒకేషనల్ బైబిల్ స్కూల్ నిర్వహిస్తున్నారు. మంగళవారం దాట్ల యూత్ ఆధ్వర్యంలో ఒకరోజు విందు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, గణపతిరాజు పాల్గొని విద్యార్థులకు ప్రేమ విందు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవి సెలవుల్లో పిల్లలను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో సంఘం చేస్తున్న కార్యక్రమం చాలా మంచిదని తెలిపారు. సంఘం అభివృద్ధికి, చర్చికి కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. వైసిపి నాయకులు వీరేశప్ప, కుమార్ రాజు, రాజ్ అహ్మద్, సత్య గౌడ్, ఆనంద్, ఉపేంద్ర గౌడ్, ఉల్లిగయ్య, జగదీష్, చాకలి లింగన్న, మూలేమని, నరసింహులు, వసంత్ గౌడ్, మొద్దీన్ సాబ్, ఎన్‌టిఆర్ నగర్ ఆనంద్, వీరేష్ బాబు, కాంతప్ప, జంబయ్య, మంజు, వెంకటేష్, రాము, సురేష్, వెంకన్న, జాన్, వైసిపి సోషల్ మీడియా శివ కుమార్ పాల్గొన్నారు.